విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
23-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 111

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు.




# కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

## మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి

## రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?

- పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు
- ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన
- కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు

**పెద్దపల్లి ప్రభాత సూర్య :** బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు.

2లో



## ఇస్రో మరో భారీ ప్రయత్నం

### 24 బాహుబలి రాకెట్ ప్రయోగం

**నెల్లూరు ప్రభాత సూర్య :** సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా..

2లో



## భగ్గుమన్న బంగారం వెండి ధరలు

### అడ్డూ అదుపు లేకుండా పెరుగుదల

2లో

## గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

- అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు ఇమేజ్
- సమ్మిట్ ద్వారా 5లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు
- ఎంఓయూలపై కెసిఆర్ చులకనగా మాట్లాడితే ఎలా
- మీ హయాంలో ఎంవోయూలపై పెట్టుబడులే లేవు
- కెసిఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, ప్రభాత సూర్య** :తెలంగాణ వేదికగా జరిగిన గ్లోబల్ సమ్మిట్ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను పెంచిందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు ఇప్పుడు తెలంగాణ వైపు ఆసక్తిగా చూస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.



## హామీలపై మాయ మాటలు చెబితే ఎలా

- కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే..
- రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు
- ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు
- ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి...

## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

### ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్

### సోనియా, రాహుల్‌కు నోటీసులు..మార్చి12కు విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ హైకోర్టులో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది.



## సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

- మంత్రులను ప్రత్యేకంగా అభినందనలు
- జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే
- కెసిఆర్ అసత్యప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి.
- మంత్రులతో సమీక్షలో సిఎం రేవంత్



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని

2లో




## బెల్టు షాపుల బెల్ట్ తీయండి

### ఆదాయం కాదు..ప్రజల ఆరోగ్యం ముఖ్యం

### అధికారులతో సిఎం చంద్రబాబు

**అమరావతి ప్రభాత సూర్య :** లిక్కర్ ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, బెల్టు షాపుల ఊసే

## గుండెపోటు కాదు...భార్య హత్య

### భర్తను హత్య చేసి గుండెపోటుగా చిత్రీకరణ

### పోస్ట్ మార్టమ్ రిపోర్ట్‌తో బయటపడ్డ వ్యవహారం

**మేడ్చెల్,హైదరాబాద్, ప్రభాత సూర్య :** మేడ్చల్ జిల్లా మేడిపల్లి బృందావన్ కాలనీలోని ఓ ప్లే స్కూల్‌లో డిసెంబర్ 12న అశోక్ అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తన భర్త గుండెపోటుతో మరణించాడని భార్య చెప్పడంతో అంతా అదే నిజమని అనుకున్నారు. అయితే పోస్టుమార్టంలో రిపోర్టులో హత్య చేసినట్లు తెలిసింది.

2లో

## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

### సోషల్ మీడియా వెట్టింగ్‌పై యూఎస్ వివరణ

### వీసా దుర్వినియోగం అరికట్టడానికే అని వెల్లడి

### హామీలపై మాయ మాటలు

# చెబితే ఎలా

(మొదటి పేజీ తరువాయి)

రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము ఫార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు.

# బెల్టు షాపుల బెల్ట్ తీయండి

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. బెల్టు షాపులపై చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సోమవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఆదాయం కాదని.. ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలని వ్యాఖ్యానించారు. లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పున:పరిశీలన చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్ ఉండాలని స్పష్టం చేశారు. బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. శంకరరావు కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో చట్టం చేసి గవర్నర్ ఆమోదానికి పంపించారని ప్రస్తావించారు. ఏపీలో కూడా బీసీలకు స్థానిక సంస్థల్లో వారి జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. తమ విజ్ఞప్తి పట్ల సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని శంకరరావు పేర్కొన్నారు.

# ఇస్రో మరో భారీ ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌వీఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌వీఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో చైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌వీఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# గుండెపోటు కాదు...భార్య హత్య

దీంతో మృతుడి భార్యను పోలీసులు అదుపులోకి తీసుకుని లోతుగా విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసుల కథనం మేరకు.. అశోక్, పూర్ణిమ దంపతులకు 11 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. సంతోషంగా సాగుతున్న వీరి కుటుంబంలో భార్య కారణంగా సమస్యలు వచ్చిపడ్డాయి. పూర్ణిమ ఇంటి పక్కనే అద్దెకు ఉంటున్న మహేష్ అనే యువకుడితో పూర్ణిమకు ఏర్పడిన పరిచయం.. చివరకు వివాహేతర సంబంధానికి దారి తీసింది. భర్త లేని సమయంలో పూర్ణిమ, మహేష్ కలుసుకునేవారు. అయితే ఇటీవల ఓ రోజు వారి వివాహేతర సంబంధం భర్తకు తెలిసింది. పద్ధతి మార్చుకోవాలంటూ భార్యను పలుమార్లు హెచ్చరించాడు. అయినా పూర్ణిమ తన పద్ధతి మార్చుకోలేదు. ÷రిళిజూ భర్త మందలిస్తుండడంతో చివరకు పూర్ణిమ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ప్రియుడితో కలిసి తన భర్త హత్యకు ప్లాన్ చేసింది. చివరకు ఇద్దరూ కలిసి హత్యకు కుట్ర పన్నారు. ఇద్దరూ కలిసి భర్త మెడకు 3 చున్నీలు బిగించి హత్య చేశారు. తర్వాత మృతదేహాన్ని బెడ్ రూమ్‌లో పడుకోబెట్టారు. తన భర్తకు గుండెపోటు వచ్చి పడిపోయాడని, అశోక్ సోదరికి ఫోన్ చేసి చెప్పింది. సోదరి వచ్చి చూసే సరికి అశోక్.. బెడ్ పై అచేతనంగా పడి ఉన్నాడు. అయితే శరీరంపై దెబ్బలు ఉండటంతో అశోక్ సోదరి ప్రశ్నించింది. బాత్ రూమ్‌లో కింద పడ్డాడు అని పూర్ణిమ కప్పిపుచ్చింది. తర్వాత అశోక్ మృతదేహానికి పోస్ట్ మార్టం జరగకుండా.. పూర్ణిమ అడ్డుకునే ప్రయత్నం చేసింది. మహేష్ కూడా ఆస్పత్రి వద్దకు వచ్చి.. పోస్ట్ మార్టం వద్దు అని అశోక్ కుటుంబ సభ్యులకు చెప్పే ప్రయత్నం చేశాడు. అయితే పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో వైద్యులు హత్యగా తేల్చారు. పోలీసులు పూర్ణిమను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దశదిన కర్మ జరిగే వరకు పది రోజుల పాటు పూర్ణిమ ఎలాంటి అనుమానం రాకుండా నటించింది. అయితే ఈ 10 రోజుల్లో మహేష్‌తో అనేక సార్లు చాట్ చేసింది.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు గత మంగళవారంనాడు నిరాకరించింది. చార్జిషీటును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేటు వక్తి సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా చార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేమని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టం ప్రకారం దీన్ని విచారించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ప్రత్యేక న్యాయమూర్తి గుర్తుచేశారు. అలాంటప్పుడు ఈడీ చార్జిషీటు ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటే అవుతుందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ కేసులో ఈడీ దర్యాప్తును కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈడీ ఛార్జిషీట్లులో సోనియగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతో పాటు సుమన్ దూబే, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్, సునీల్ భండారి పేర్లు చేర్చింది.

# గ్లోబల్ సమ్మిట్‌తో పెరిగిన ప్రతిష్ట

సమ్మిట్ విజయంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం కేసీఆర్‌కు ఇష్టం లేనట్లు ఆయన మాటలు ఉన్నాయని మంత్రి మండిపడ్డారు. ఈ సమ్మిట్ ద్వారా 5 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులకు సంబంధించి ఎంఓయూలు జరిగాయని, వీటిని కేసీఆర్ చాలా తేలికగా మాట్లాడటం తగదని శ్రీధర్ బాబు అన్నారు. 'కేసీఆర్ హయాంలోనూ అనేక ఒప్పందాలు జరిగాయి, కానీ అన్నీ కార్యరూపం దాల్చలేదు. మేము వాటి గురించి ఎప్పుడూ రచ్చ చేయలేదు. ఇప్పుడు మేము కుదుర్చుకున్న ప్రతి ఒప్పందాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు పక్కాగా ఫాలో-అప్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా 1.40 లక్షల మందికి ప్రత్యక్షంగా, మరో 2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ త్వరలోనే ప్రపంచానికే 'జీసీసీ క్యాపిటల్' కాబోతోందని మంత్రి ప్రకటించారు. గడిచిన ఏడాది కాలంలోనే 75 అంతర్జాతీయ స్థాయి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను రాష్ట్రానికి తీసుకువచ్చామని వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, వ్యాక్సిన్ తయారీ రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ప్రపంచానికి అవసరమైన మూడు వంతుల వ్యాక్సిన్లు ఇక్కడి నుంచే ఎగుమతి అవుతున్నాయని గుర్తుచేశారు. వ్యాపార సంస్కరణల అమలులో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ అవార్డు అందుకోవడం మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్ బీఆర్ఎస్ పేటెంట్ అని చెప్పుకోవడంపై మంత్రి స్పందిస్తూ.. రక్షణ రంగంలో అలాగే ఐటీ , మ్యానిఫ్యాక్చరింగ్ రంగాలకు పునాది వేసింది కాంగ్రెస్ పార్టీయే. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులు అసంపూర్తిగా ఉంటే, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సందర్శించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయించారు. పీఎం మిత్ర పథకం కింద కేంద్రం నుండి 30 కోట్ల నిధులు తెచ్చింది మేమని వివరించారు. బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. మీరు హైప్ లో ఉన్నారు.. మేము ప్రజల్లో హోప్ క్రియేట్ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న 'గేట్ పాస్' కల్చర్‌ను రద్దు చేశామని, అందరినీ కలుపుకుని పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. కేవలం పరిశ్రమలు తేవడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి దక్కేలా ఐటీఐ లను ఏటీసీ లుగా మార్చామని మంత్రి తెలిపారు. ఎంఎస్ఎంఈల కోసం కొత్త పాలసీని తీసుకువచ్చామని, పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని నింపుతూ కక్షసాధింపులు లేని పాలనను అందిస్తున్నామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో మరిన్ని భారీ పెట్టుబడులను ఆకర్షించి తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ పారిశ్రామిక రాష్ట్రంగా నిలబెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# భగ్గుమన్న బంగారం వెండి ధరలు

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** వెండి, బంగారం ధరలు మళ్లీ జోరందుకున్నాయి. వెండి ధరల గురించి చెప్పనక్కరలేదు.. తారాస్థాయిలో రేటు పలుకుతోంది. సోమవారం కిలో వెండి ధర ఏకంగా రూ.5 వేలకు పెరిగి ఆల్ టైమ్ రికార్డు రూ.2,31,000 కు చేరింది. వెండి దూకుడు చూస్తుంటే వచ్చే ఏడాది జనవరిలోనే రూ.2,50,000 వేలు పలికినా ఆశ్చర్యపడనక్కరలేదు అంటున్నారు నిపుణులు. సోమవారం దేశంలో బంగారం ధరలు భగ్గుమన్నాయి. యూఎస్ ఫెడ్ ప్రామాణిక వడ్డీ రేటులో కొత తప్పదన్న అంచనాలు బలపడటంతో పసిడి, వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,35,280కు చేరుకుంది. కేవలం గంటల వ్యవధిలోనే రూ.1100 మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ.1000 మేర పెరిగి రూ.1,24,000కు చేరుకుంది. కొన్ని రోజులుగా అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్న వెండి ధర నేడు కూడా అదే ట్రెండ్‌ను కొనసాగిస్తోంది. ఏకంగా రూ.5 వేల మేర పెరిగి రూ.2,19,000కు చేరుకుంది. అంతర్జాతీయంగా కూడా పసిడి, వెండి ధరలు చుక్కలను అంటాయి. 24 క్యారెట్‌ల ఔన్స్ స్పాట్ గోల్డ్ ధర 4,383 డాలర్లను తాకింది. అక్టోబర్‌లో నమోదైన జీవితకాల గరిష్ఠం కంటే 1.5 శాతం మేర పెరిగింది. ఔన్స్ వెండి ధర కూడా 3.4 శాతం మేర పెరిగి 70 డాలర్లకు చేరువైంది. వెనెజువెలా చమురుపై అమెరికా ఆంక్షలతో పాటు డాలర్ బలహీనపడటం, ఫెడ్ రేట్‌లో కోతపై పెరిగిన అంచనాలతో బంగారం, వెండి ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయని నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో వెండిపై పెరిగిన పెట్టుబడులు, ఎలక్ట్రానిక్స్ లో పెరిగిన వినియోగం, తరిగిన వెండి ఉత్పత్తుల నేపథ్యంలో వెండి ధరల రేటు వేగంగా పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదే డిసెంబర్ 13వ తేదీన వెండి కిలో ధర రూ.2,10,000ఉండటం గమనార్హం. పసిడి కూడా ఏమాత్రం తగ్గకుండా పరుగు లంకించుకుంది. సోమవారం బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే ? 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,100 పెరిగి రూ.1,35,280కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1000 ¬

ఎరిగి రూ.1,24,000లకు చేరింది. పసిడి ధరలు కూడా మరింత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.

## సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమాచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్జీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లపై కూడా రేవంత్ సర్కార్ చర్చించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** అమెరికా దౌత్య కార్యాలయం హెచ్-1, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల కోసం గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 15 నుంచి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్' వీసా స్క్రీనింగ్‌లో భాగంగా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రెజెన్స్ అంటే సోషల్ మీడియా, డిజిటల్ యాక్టివిటీ సమీక్ష పరిధిని విస్తరించినట్లు వెల్లడించింది. ఈ కొత్త విధానం అన్ని దేశాలకు చెందిన దరఖాస్తుదారులకు వర్తించనుంది. ఈ చర్య వీసా కార్యక్రమం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసమేనని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టం చేసింది. ఫేక్ జాబ్ ఆఫర్లు, తప్పుడు సమాచారం, మధ్యవర్తుల పాత్ర వంటి అక్రమాలను నియంత్రించడం ద్వారా అమెరికా సంస్థలు నిజమైన, అర్హత కలిగిన తాత్కాలిక విదేశీ ఉద్యోగులను నియమించుకునేలా చేయడమే లక్ష్యమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలు, కాన్సులేట్లు వీసా దరఖాస్తులను యథావిధిగా స్వీకరిస్తూ ప్రాసెస్ చేస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ సమీక్ష విస్తరణ కారణంగా అదనపు ప్రాసెసింగ్ సమయం పట్టే అవకాశం ఉందని దరఖాస్తుదారులకు ముందుగానే సూచించారు. వీసా వ్యవస్థలో మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి అంశాలపై అమెరికా గత కొంతకాలంగా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియా, ఆన్‌లైన్ కార్యకలాపాల సమీక్షను స్టాండర్డ్ వీసా స్క్రీనింగ్‌లో భాగంగా చేర్చింది. ఇది ఏ ఒక్క దేశం లేదా సమూహాన్ని లక్ష్యంగా చేసుకున్న చర్య కాదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అనంతరం అమెరికాలో ఉద్యోగం కోరుకునే పలువురు దరఖాస్తుదారులు గోప్యతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్స్ పబ్లిక్‌గా ఉంచడం వల్ల వ్యక్తిగత సమాచారం డేటా బ్రోకర్ల చేతుల్లోకి వెళ్లి కాపీ లేదా అమ్మకం జరిగే ప్రమాదం ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. కొంతమంది దరఖాస్తుదారులు ప్రభుత్వమే అధికారిక అకౌంట్ల నుంచి రిక్వెస్ట్ పంపడం, లేదా వీసా ఇంటర్వ్యూ సమయంలో మొబైల్ ద్వారా ప్రొ÷ల్ చూపించే అవకాశం ఇవ్వాలని సూచించారు. అయితే ఈ అభ్యంతరాలపై ఇప్పటివరకు అమెరికా అధికారులు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయలేదు. అమెరికా అధికారుల ప్రకారం ఆన్‌లైన్ ప్రెజెన్స్ సమీక్ష ప్రపంచవ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తుదారులకు సమానంగా వర్తిస్తుంది. వీసా పక్రియ యొక్క విశ్వసనీయతను కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.

# కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఉపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

# విద్యార్థులు గణితనంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు





## తూప్రాన్ పేట ఎంజేపీటీ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

### విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి...

### ఎంజేపీటీ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ శిరీష



**చౌటుప్పల్.డిసెంబర్ 22. ప్రభాత సూర్య:** ప్రతి విద్యార్థి గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని చదువులో రాణించాలని ప్రిన్సిపల్ శిరీష తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ శిరీష ఆధ్వర్యంలో గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ శిరీష ఉపాధ్యాయులతో కలిసి రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత బోధన పరికరాలు, గణిత శాస్త్ర నమూనాలు, ఆకారాలు, సంఖ్యల సార్వత్రిక భాషల నమూనాలను పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ లో ప్రదర్శించి తమ ప్రతిభ పాటవాలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శిరీష మాట్లాడుతూ ... భారతదేశానికి గణితంలో సుదీర్ఘమైన ప్రస్థానం ఉందని తెలిపారు. 12 సంవత్సరాల వయసులోనే గణితంలో అనేక సూత్రాలను కనుగొని రామానుజన్ గుర్తింపు పొందారని విద్యార్థులకు తెలిపారు. నిత్య జీవితంలో గణిత వినియోగం, ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకొని గణితం పట్ల భయాన్ని పోగొట్టుకొని, నైపుణ్యం పెంపొందించుకోవాలని విద్యార్థులకు ప్రిన్సిపల్ సూచించారు. గణిత శాస్త్రం ద్వారా వివిధ పోటీ పరీక్షల్లో విజయాన్ని చాలా సులభంగా సాధించగలిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి గణితశాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా గ్రహించి సాధన చేసి, పట్టు సాధించి విజయ అవకాశాలను మెరుగుపరుచుకొని సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంపై మక్కువ పెంచుకొని అనేక మార్గదర్శక సూత్రాలు రూపొందించారని, నేటికీ ప్రపంచంలో వారి సూత్రాలను అమలు పరచడం వారి కృషికి నిదర్శనమని చెప్పారు.

భారతదేశ ప్రభుత్వం రామానుజన్ సేవలను గుర్తించి డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవం గా ప్రకటించి వారి సేవలకు గుర్తింపు ఇచ్చారని కొనియాడుతూ ప్రతి విద్యార్థి రామానుజన్ అడుగుజాడల్లో పయనించి గణితంలో ప్రతిభ కనబరిచి అగ్రగామిగా ఉండాలని ఆకాంక్షించారు. గణిత ఉపకరణాలను తయారు చేసిన విద్యార్థులను ఆమె అభినందించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, లెక్చరర్స్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థిని అభినందించిన ప్రిన్సిపాల్ శిరీష



**చౌటుప్పల్.డిసెంబర్ 22. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాలలో 2023 -25 విద్యా సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో 982 మార్కులతో ఇంటర్ విద్యను పూర్తిచేసుకుని ఎన్.ఐ.టి లో సీటు పొందిన విద్యార్థి బిలావత్ దిలీప్ ను ప్రిన్సిపాల్ శిరీష సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ... హైదరాబాద్ ప్రాంతానికి చెందిన బిలావత్ దిలీప్ గత సంవత్సరం జరిగిన ఎన్ఐటి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి త్రిపుర అగర్తలో సీటు సాధించి రావడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, కన్న తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, ఎంజేపీటీ సొసైటీ కి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బీసీ గురుకులంలో చదివిన విద్యార్థి బిలావత్ దిలీప్ ను ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా కష్టపడి చదవాలన్నారు. బీసీ గురుకులాల్లో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. విద్యతోనే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థి బిలావత్ దిలీప్ మాట్లాడుతూ... తాను ఇంటర్ విద్యను ఇదే కళాశాలలో పూర్తి చేసుకున్నానని, కళాశాలలోని లెక్చరర్స్ ఇచ్చిన ప్రోత్సాహం, కోచింగ్ వల్లనే ఎన్ఐటిలో సీటు సంపాదించగలిగానని తెలిపారు. తనను తీర్చిదిద్దిన ప్రిన్సిపల్, కళాశాల లెక్చరర్స్ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీ గురుకులాలలో క్రమశిక్షణతో కూడిన విద్య ఉంటుందని తనతోటి విద్యార్థులు కూడా కష్టపడి చదవాలని సూచించాడు. ఈ కార్యక్రమంలో ఏటిపి షబానా బేగం, లెక్చరర్ లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్మకన్నె సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన రావుల స్వప్న రమేష్

**గట్టుపల్.ప్రభాత.సూర్య.డిసెంబర్:22:** గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న. రావుల స్వప్న రమేష్ మాట్లాడుతూ. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో. ప్రజల విశ్వాసంతో, ప్రజల ఆశీర్వాదాలతో ఈ గౌరవ బాధ్యతల ను స్వీకరిస్తున్న గ్రామాభివృద్ధినే లక్ష్యంగా, ప్రజా సంక్షేమాన్నే మార్గదర్శకంగా తీసుకొని. నిజాయితీతో, నిబద్ధతతో పనిచేస్తానని. మనస్ఫూర్తిగా విశ్వసిస్తున్నాను. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పేద ప్రజల. సంక్షేమం, యువత–మహిళల అభ్యున్నతి, రైతుల సంక్షేమం వంటి అంశాల్లో. మీరు తీసుకునే ప్రతి నిర్ణయం. రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి. మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి గోపాల్ రెడ్డి చాపల మారయ్య రావుల ఐలయ్య. దెందే. బీరప్ప కంపే దుర్గయ్య రావుల ఎల్లప్ప భీమనపల్లి సత్తయ్య రుద్రగోని వెంకటేశం వనం రమేష్ గ్రామ ప్రజలు తదిపర్లు పాల్గొన్నారు





## సంస్థాన్ పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

### ఎమ్మెల్సీ శ్రీ నెల్లికంటి సత్యం .. సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 22(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి , వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి , ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి పాల్గొని అధికారులతో ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం మాట్లాడుతూ పాలవక వర్గం సభ్యులు అందరూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు మరియు ఎల్లవేళలా గ్రామ అభివృద్ధికి మా సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొని ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నాయకురాలిగా కాదు సేవకురాలుగా పనిచేస్తా..

### దౌల్తాబాద్ సర్పంచి సంగీత నర్సింల



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్22:** హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామ పంచాయతీ సర్పంచిగా వావిలాల సంగీత నర్సింలు, ఉప సర్పంచి గా పటేల్ శేఖర్ గౌడ్, వివిధ వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులను సోమవారం ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వావిలాల సంగీత నర్సింలు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనను దౌల్తాబాద్ గ్రామ ప్రజలు సర్పంచి గా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకనుండి ఇదే స్ఫూర్తితో గ్రామానికి నాయకురాలిగా కాకుండా ఒక సేవకురాలుగా పనిచేస్తా అన్నారు. పార్టీలకతీతంగా పని చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. స్తానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షుడు తుమ్మల పల్లి కిషోర్, మైనార్టీ సెల్ నాయకులు సాజిద్, కృష్ణ, సత్యం, వెంకటేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

### వీరన్న గారి ప్రవీణ శ్రీనివాస్ రెడ్డి చీకుమద్దూర్ గ్రామ సర్పంచ్





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 22:** హత్నూర మండలం చీక్ మద్దూర్ గ్రామ సర్పంచ్ గా వీరన్న గారి ప్రవీణ శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆమెతోపాటు ఉపసర్పంచిగా నీరుడి కిషన్, 8 మంది వార్డు మెంబర్లు ప్రమాణం చేశారు. సర్పంచిగా గెలిచిన ప్రవీణ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో గ్రామ సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక గ్రామపంచాయతీ నిధులతో పాటు, ప్రభుత్వం నుండి అభివృద్ధి తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ప్రవీణ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇకనుండి రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తూ పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకొని గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తానని అన్నారు. గ్రామంలో గ్రామ సభలతో పాటు, ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని కావలసిన పనుల కోసం చర్చించి నిర్ణయాలు తీసుకుంటానని అన్నారు. స్థానికంగా ఉన్న నియోజకవర్గ కాంగ్రెస్ పెద్దల సహాయ సహకారాలతో గ్రామానికి కావలసిన నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తానని సభాముఖంగా ఆమె తెలిపారు.

## రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### లకావత్ మాధవి రమేష్ నాయక్ కొత్తగూడెం సర్పంచ్.





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 22:** హత్నూర మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా లకావత్ మాధవి రమేష్ నాయక్, వివిధ వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులను సోమవారం ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మాధవి రమేష్ నాయక్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో తనను కొత్తగూడెం సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు గ్రామస్తులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ఇకనుండి తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెట్టింపు ఉత్సాహంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఆమె తెలిపారు. పార్టీలకతీతంగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కావలసిన నిధులను తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సందర్శకులను ఆకట్టుకుంటున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ లో డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా, నేషనల్ జ్యూట్ బోర్డు మరియు శిల్పారామం సంయుక్త నిర్వహణలో 450 స్టాల్స్ శిల్పారామం లో కొలువుతీరిఉన్నాయి. ఝూముడని, మంగళగిరి , గొల్లబామ , నారాయణపేట, కాశ్మీరీ సిల్క్, చికెంకారి వర్క్, బనారస్, చీరలు అందుబాటులో ఉన్నాయి. సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారు పంపించిన సిద్ది ధమాల్ ఆఫ్రికన్ ట్రైబ్స్ శ్రీ హనీఫ్ అబుబ్బల్ మీయవ బృందం అలరించింది. శ్రీమతి పద్మ కళ్యాణ్ గారు నిర్వహిస్తున్న శంభు కింకిణి ఫెస్టివల్ లో కళాకారులూ సంచలన, పదవర్ణం, వసంత స్వరజతి అంశాలను సంచలన స్కూల్ అఫ్ డాన్స్ శ్రీమతి పద్మకల్యాణ్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చి మెప్పించారు. కీర్తి శేషులు పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన సత్యం కూచిపూడి ఆర్ట్ అకాడమీ శ్రీమతి వెంపటి శ్రీమోయి బృందం శ్రీ కృష్ణ పారిజాతం నృత్య రూపకం ఎంతగానో అలరించింది.

## గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

నా గెలుపుకు సహకరించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు.

మామిడి గారి గంగారెడ్డి బోరుపట్ల సర్పంచ్





హత్నూర మండలం బోరుపట్ల గ్రామ సర్పంచిగా మామిడి గారి గంగారెడ్డి, ఉప సర్పంచ్ గా పొట్లచెరువు కృష్ణ, వివిధ వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులను సోమవారం ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్ గంగారెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనను బోర్పట్ల గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, గ్రామంలోని విద్యావంతులకు, ఉద్యోగులకు, మహిళలకు, యువకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకనుండి ప్రజలతో మమేకమై రెట్టింపు ఉత్సవంతో పనిచేస్తానని, ఈ గ్రామాన్ని తన శాయశక్తుల అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, గ్రామంలోని పరిశ్రమలో విద్యావంతులకు ఉపాధి అవకాశాలు వచ్చే విధంగా కృషి చేస్తానని, పార్టీలకు అతీతంగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో తమ ప్రభుత్వం ఉన్నందున నియోజకవర్గ పెద్దలతో కలిసి ఉండి గ్రామానికి కావాల్సిన అభివృద్ధి నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

## నూతన సర్పంచ్ లను అభినందించిన సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా, ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే




**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 22(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోని నూతనంగా ఎన్నికైన సీపీఐ సర్పంచ్ లు కురిమిద్దే వినోద శ్రీనివాస్, ముత్యాల అంజయ్య, లను ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, రావుల ప్రశాంత్ లను సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు లు అభినందనలు తెలిపారు. వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల విశ్వాసం తో బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ లు గ్రామాభివృద్ధి నీ మన లక్ష్యం గా పెట్టుకుని పని చేయాలని ఆయన సూచించారు. పారదర్శక పాలన సంక్షేమ పథకాలు సమర్ధాముల మౌలిక సదుపాయాలు మెరుగుదలపై దృష్టి సారించాలని కోరారు. ప్రజలతో సన్నిహితంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే గ్రామాలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తాయని అన్నారు. సంస్థాన్ నారాయణపురం సీపీఐ మద్దతు తో విజయం సాధించిన కాంగ్రెస్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ నాయకులు కలకొండ సంజీవ, బి. జగన్, పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# "మన కుటుంబం" కుటుంబ సమ్మేళనం

## కృతజ్ఞత, గౌరవం, అనుబంధానికి హృదయస్పర్శతో కూడిన వేడుక



**అనంతపురం, డిసెంబర్ 22( ప్రభాత సూర్య):** రక్త సంబంధాల విలువను, తరతరాల అనుబంధ బలాన్ని మరోసారి చాటిచెప్పిన కార్యక్రమం "మన కుటుంబం" కుటుంబ సమ్మేళనం. దాదాపు ఐదు తరాల కుటుంబ సభ్యులు ఒకే వేదికపై కలుసుకుని ప్రేమ, గౌరవం, ఐక్యతతో బంధాలను మరింత బలపరుచుకున్న ఈ భావోద్వేగ వేడుకలు డిసెంబర్ 20 మరియు 21, 2025 తేదీలలో అనంతపురంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ గెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. చాలా కాలం తర్వాత కుటుంబ సభ్యులందరూ ఒకే చోట చేరడంతో వేదిక అంతా ఆనందం, ఆప్యాయత, జ్ఞాపకాలతో నిండిపోయింది. పెద్దల ఆశీర్వాదాలు, పిల్లల నవ్వులు, సోదరసోదరీమణుల మధ్య అనుబంధం ఈ సమ్మేళనాన్ని ఒక చిరస్మరణీయ అనుభూతిగా మార్చాయి. ఈ కుటుంబ సమ్మేళనానికి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది తల్లిదండ్రుల సత్కారం. తమ పిల్లలను మంచి విలువలతో పెంచి, కుటుంబానికి బలమైన పునాది వేసిన అన్ని తల్లిదండ్రులను వారి కుమారులు, కుమార్తెలు కృతజ్ఞతాభావంతో సత్కరించారు, అలాగే తమ జీవితాలకు మార్గదర్శకులుగా నిలిచినందుకు కృతజ్ఞతాభివందనం చేశారు. ఈ సందర్భంగా పలువురి కళ్లలో ఆనందభాష్పాలు మెరిసి, వేదికంతా భావోద్వేగంతో నిండిపోయింది. "మా జీవితాలకు మీ ఆశీర్వాదమే మా బలం" అన్న మాటలు ప్రతి కుటుంబ సభ్యుని హృదయాన్ని తాకాయి. అలాగే, ఈ మహత్తర కార్యక్రమాన్ని ఆలోచించి, ప్రణాళికాబద్ధంగా నిర్వహించి, అన్ని కుటుంబ సభ్యులను ఒకే గూటి కింద కలిపిన నిర్వాహకులను కూడా ప్రత్యేకంగా సత్కరించారు. కుటుంబ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేసినందుకు డా. తలారి నరేష్ కుమార్, తలారి అంజయ్య, తలారి మురళి, తలారి జనార్ధన్, పిట్ట పవన్ కుమార్, చరణ్ కుమార్, హరిష్ కుమార్, మాధవి, తలారి విష్ణు వర్ధన్, సాయి కృష్ణ, దిలీప్ కుమార్, తలారి దీప్తి, నాగేంద్ర , వారికి కుటుంబ పెద్దలు మరియు సభ్యులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సమూహ ఫోటోలు, కలిసి భోజనం, ఆత్మీయ సంభాషణలు, భావోద్వేగ వీడ్కోలు మధ్య ఈ కుటుంబ సమ్మేళనం ముగిసింది. వచ్చే తరాలకు కుటుంబ విలువలు, ఐక్యత, పరస్పర గౌరవం ఎంత ముఖ్యమో గుర్తుచేసిన ఈ "మన కుటుంబం" కుటుంబ సమ్మేళనయతరతరాల అనుబంధానికి చిరస్మరణీయ మైలురాయిగా నిలిచింది. ఈ కుటుంబ కలయికలో సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ఆటలు, పోటీలు అందరినీ ఉత్సాహపరిచాయి. నిర్వహించిన పోటీల్లో విజేతలు ఇలా ఉన్నారు

**పిల్లల చిత్రలేఖన పోటీ:** ప్రాచిసహస్ర - మొదటి బహుమతి
**ట్రెజర్ హంట్:** పిట్ట పవన్ కుమార్, వారి బృందం
**పిల్లల ఉత్తమ నృత్య ప్రదర్శన:** హిమానిక & మాహి మాన్విత్
**కరాటే పోటీ:** సహిష్ణు శరవణ్
**మ్యూజికల్ చైర్స్ (పిల్లలు):** హిమానిక
**మ్యూజికల్ చైర్స్ (పెద్దలు):** శాంతి
సమూహ ఫోటోలు, కలిసి భోజనం, హృదయపూర్వక సంభాషణలతో ఈ కుటుంబ సమ్మేళనం ముగిసింది. కుటుంబ విలువలు, పరస్పర గౌరవం, ఐక్యత ఎంత ముఖ్యమో తదుపరి తరాలకు చాటిచెప్పిన ఈ "మన కుటుంబం" సమ్మేళనయ అనుబంధాలకు అద్దం పట్టిన ఒక గొప్ప ఉదాహరణగా నిలిచింది.

# గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా

## కాసాల సర్పంచి కోటంల వెంకటేష్





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్22:** హత్నూర మండలం కాసాల గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం పండగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సర్పంచి గా కోటంల వెంకటేష్ ను, ఉప సర్పంచిగా గంపల కిష్టయ్య, ఆయా వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులకు సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచి వెంకటేష్ మాట్లాడుతూ నాయకుడిగా కాకుండా సేవకుడిలా గ్రామానికి సేవా చేస్తా అన్నారు. తన మీద నమ్మకంతో తనను కాసాల గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తుల కు, యువకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది కావున నాయకులు ఆవుల రాజిరెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే పార్టీలు తర్వాత అందరం కలిసి కట్టుగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సర్పంచి వెంకటేశ్ అన్నారు. కావున గ్రామంలో పార్టీలకతీతంగా గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.

## జనగాం గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన లోడే రవి (రఘు)గౌడ్

### సర్పంచ్ లోడే రవి కి జ్ఞాపికను అందచేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్

**సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 22,( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా విజయం సాధించిన లోడే రవి (రఘు) గౌడ్ సోమవారం గ్రామ పంచాయతీలో పదవి స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ గా విజయం సాధించిన లోడే రఘు గౌడ్ నీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన అనంతరం జ్ఞాపికను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి,ఉప సర్పంచ్ ఎర్ర సుశీల లక్ష్మయ్య,వార్డు సభ్యులు మంచాల ఏసు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి నరేష్ గౌడ్,గడ్డం అంజయ్య,పంచాయతీ సెక్రటరీ కిషన్ నాయక్,కారోబార్ లోడే యాదయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క సైదులు,బొంగు నవీన్,వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అనే నేను నాయకురాలిగా కాదు సేవకురాలుగా పనిచేస్తా..




సర్పంచి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్22( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచిగా ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ,ఉప సర్పంచి గా పల్లె మల్లారెడ్డి,వివిధ వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులను సోమవారం ఎంపీడీవో ప్రమోద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనను నారాయణపురం గ్రామ ప్రజలు సర్పంచి గా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకనుండి ఇదే స్ఫూర్తితో గ్రామానికి నాయకురాలిగా కాకుండా ఒక సేవకురాలుగా పనిచేస్తా అన్నారు. పార్టీలకతీతంగా పని చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. స్తానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పుర ప్రముఖులు, శ్రేయోభిలాషులు బంధుమిత్రులు ఇతరులు పాల్గొన్నారు.








# మానవత్వం ఉన్న వాళ్ళకి పదవి ఉండాలి
# పదవి ఉన్నవాళ్ళకి మానవత్వం ఉండాలి

## కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 22( ప్రభాత సూర్య ): మానవత్వం ఉన్నవాళ్ళకి పదవి, పదవి ఉన్నవాళ్ళకు మానవత్వం ఉండాలని ఇప్పుడే నిష్కల్మషమైన ప్రజా సేవ చేస్తారని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి... రాష్ట్రంలోనే అత్యధిక రెండవ మెజారిటీతో గెలిపించిన నారాయణపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరై, నూతనంగా ఎన్నికైన సర్పంచి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉపసర్పంచి పల్లె మల్లారెడ్డి, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు... అనంతరం ఏర్పాటుచేసిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.. గెలిచిన ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.. నారాయణపూర్ లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేయడానికి నా పూర్తి సహకారం ఉంటుందన్నారు... పాలకవర్గాన్ని ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన నారాయణపురం ప్రజలు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు..



# గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన అన్నం మల్లేష్

భారత రాజ్యాంగం పట్ల, నిజమైన విధేయత కలిగి ఉంటానని గ్రామ సర్పంచ్ అన్నం మల్లేష్



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 22(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం, మల్లారెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గా అన్నం మల్లేష్ బాధ్యతలు స్వీకరించారు. ఉపసర్పంచ్ నర్రి ఎట్టయ్య, వార్డ్ సభ్యులుగా, చిర్రగోని సంతోష పరమేశ యాదవ్, పచ్చిపాల ఐలయ్య యాదవ్, గుండ్ల పెల్లి అనంత,, సిరిపంగి అండాలు, పందుల కవిత, సిరిపంగి ఉదయ్ కుమార్, భారతరాజు లాలు ప్రసాద్, జినుకల కిరణ్ యాదవ్, సిరిపంగి మీనయ్య బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా..

## ఆవంచ సర్పంచి స్రవంతి కరుణాకర్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్22:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం ఆవంచ గ్రామ పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం పండగలా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి గ్రామ సర్పంచిగా రాజి పేట స్రవంతి కరుణాకర్,ఉప సర్పంచి గా చిగురు కిష్టయ్య,8వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం స్రవంతి కరుణాకర్ మాట్లాడుతూ రెండవ సారి మా కుటుంబ సభ్యుల ను ఆవంచ గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు, విద్యావంతులకు, ఉద్యోగస్తులకు, యువకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశా నన్నారు.మరొక సారి సర్పంచిగా గెలిపించడం వల్ల ఇంకా నాపై బాధ్యత పెరిగిందన్నారు.ఇదే స్ఫూర్తితో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేస్తా అన్నారు.

# గుజ్జ గ్రామ ఉపసర్పంచిగా ఎలిజాల శ్రీను ప్రమాణ స్వీకారం



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 22( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల గుజ్జ గ్రామ నూతన పాలకవర్గం కొలువైంది, గ్రామంలో బిజెపి ఉపసర్పంచిగా ఎలిజాల శ్రీను నియమితుల య్యారు, దశాబ్దకాలంగా పార్టీ కి చేసిన సేవలను గుర్తించి మండలం లోనే అత్యధిక మెజారిటీ 100 ఓట్ల మెజారిటీ అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు, గ్రామంలో 10 వార్డులకు గాను ఎనిమిది వార్డుల మెజారిటీతో ఉపసర్పంచ్ గా ఎలిజాల శ్రీను నియమితులయ్యారు, విజయనందించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ కృతజ్ఞతుడై ఉంటానని అన్నారు,గత దశాబ్ద కాలంలో గ్రామంలో ఎన్నో సేవలు అందిస్తున్న సేవలకు భారీ మెజారిటీ నిదర్శనమని, రాజకీయాల కతీతంగా గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.



# మహ్మద్ ఖాజా పటేల్ పిల్లల హాఖికా పంక్షన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఖాజా పటేల్ పిల్లల హాఖీకా ఫంక్షన్ సందర్భం గా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే , పి ఎ సి చైర్మన్ అరెకపూడి గాంధీ కార్పొరేటర్ లు నార్నె శ్రీనివాస్, ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాధర్ లతో సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కే చౌదరి, వినోద్ చౌదరి, భాషా, తులసి, కమలాకర్ రెడ్డి, నాని, అభి, బొజ్జా రవి, వెంకట్ రావు, మూర్తి, తదితరులు పాల్గొని పిల్లలను ఆశీర్వదించటం జరిగింది .

# ఆదరించారు అభివృద్ధి చేసి చూపిస్తా..

## రెడ్డిపల్లి సర్పంచి పద్మావతి అశోక్ గౌడ్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్22:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డి పల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్స వం సోమవారం పండగలా జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి పల్లి గ్రామ సర్పంచిగా పద్మావతి అశోక్ గౌడ్,ఉప సర్పంచిగా నక్క ఇందిరను, ఆయా వార్డులకు సంబంధించిన వార్డు సభ్యులకు నర్సాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం సర్పంచి పద్మావతి అశోక్ గౌడ్ మాట్లాడుతూ రెడ్డిపల్లి గ్రామ సర్పంచిగా తనను గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇప్పటినుండి ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కావున జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా అన్నారు.గ్రామంలో పెన్షన్ రానివారిని గుర్తించి వారికి పెన్షన్లు ఇప్పించే విధంగా చూస్తా అన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం నుండి పేదలకు అందే ప్రతి పథకాన్ని గ్రామానికి వచ్చే విధంగా చూస్తానని తెలిపారు. మహిళలకు రావాల్సిన పథకాల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మంజూరయ్యేలా ప్రయత్నం చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలందరూ నన్ను ఆదరించి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించారు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు.



# ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కె చౌదరి కుమారుడు జనిత్ చౌదరి జన్మదిన వేడుకలు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కె చౌదరి కుమారుడు చిరంజీవి జనిత్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా సీనియర్ నాయకులు,ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మరియు ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని చిరంజీవి జనిత్ చౌదరి తో కేక్ కట్ చేయించి, ఆశీర్వ దించడం జరిగింది . ఈ కార్యక్రమం లో మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, ఎం ఆర్ కె చౌదరి, దొప్పలపూడి వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్ , విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితా లో నమోదు చేసుకోవాలి..




**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్ డివిజన్ పరిధిలో ఓంకార్ నగర్ లక్ష్మీ నగర్ కాలనీ సాయిబాబా మందిరం దగ్గర ఈరోజు నూతన ఓటు నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు నమోదు చేసుకోగలరని మనవి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మరియు సీనియర్ నాయకులు రాచమల్ల నాగేశ్వర గౌడ్, మాణిక్యరావు, గుండె గణేష్ ముదిరాజ్, విజేందర్ సింగ్, నల్లూరి పట్టాభిరామ్, పారానంది నాగులు, జాజి రావు శీను, ప్రభాకర్ మహేష్, చోటురామ్ దుర్గ మహిళా నాయకురాలు మాధురి మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ని సన్మానించిన మల్లారెడ్డిగూడెం రజక సంఘం నాయకులు

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 22( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల మల్లారెడ్డిగూడెం రజక సంఘం ఆధ్వర్యంలో నారాయణపూర్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు బాతరాజు మల్లేష్, ఐతరాజు కృష్ణ, కద్తాల చంద్రశేఖర్, కద్తల ప్రభాకర్ , కద్తల అనిల్, కద్తల సాయి, అనగంటి శివమణి, బాతరాజు పవన్ పాల్గొనారు.



# నల్గొండలో ఆరోగ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

**నల్గొండ డిసెంబర్ 22 ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణ కేంద్రంలో క్లాక్ టవర్ సమీపం తులసి నగర్ కాలనీ సోమవారం నూతనంగా ఆరోగ్య సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బుర్రి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ గౌడులు ప్రారంభించి మాట్లాడారు. మారుమూల గ్రామ పట్టణ, రోగులు ఎక్కడనో హైదరాబాదులో చికిత్స కాకుండా మన పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు అన్నివేళలా ఆదుకోవాలని అలాగే ఈ యొక్క హాస్పటల్లో అన్ని రకాల శస్త్ర చికిత్సలు, రక్త పరీక్షలు అత్యాధునిక పరికరాలతో చేయబడునని ప్రతి రోగిపై ప్రత్యేక శ్రద్ధ, ఆరోగ్యంపై పలు సూచనలు చేస్తూ చికిత్సలు చేయబడునని అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. డిఎంహెచ్వో పుట్ల శ్రీనివాస్, ఆరోగ్య హాస్పటల్ యజమాన్యం డాక్టర్ శ్రీనివాస్, రమావతు లాలు, రమావత్ గౌతమ్ మాట్లాడారు ఎంతో నిబద్ధత కలిగిన మేము వైద్య వృత్తిలో చాలా అనుభవం కలదు అనారోగ్యలు ఆరోగ్యంగా మార్చేంతవరకు ఆరోగ్య హాస్పిటల్ యొక్క ఏకైక లక్ష్యం ఎల్లవేళలా ప్రతి డాక్టర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృనాయక్, మూర్తి, వేణు పద్మ మోహన్, నరేష్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.






# ఆశీర్వదించారు అభివృద్ధి చేసి చూపిస్తా

## అయ్యానోళ్ల మమత శివ చింతల్ చెర్వు సర్పంచ్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 22:** హత్నూర మండలం చింతలచెరువు గ్రామ సర్పంచ్ గా అయ్యానోళ్ల మమతా శివ, ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆమెతోపాటు ఉపసర్పంచిగా అంభాటి భాస్కర్ , వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. సర్పంచిగా గెలిచిన మమత శివ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో గ్రామ సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కావున గ్రామపంచాయతీ నిధులతో పాటు, ప్రభుత్వం నుండి అభివృద్ధి నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మమత శివ తెలిపారు. ఇకనుండి రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తూ పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకొని గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తానని అన్నారు. గ్రామంలో గ్రామ సభలతో పాటు, ప్రజలందరి సహకారంతో గ్రామాన్ని కావలసిన పనుల కోసం చర్చించి నిర్ణయాలు తీసుకుంటానని అన్నారు. స్థానికంగా ఉన్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో గ్రామానికి కావలసిన నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తానని సభాముఖంగా ఆమె తెలిపారు.

# ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా పోలీస్ గ్రీవెన్స్ డే- జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్



**నల్గొండ డిసెంబర్ 22 ప్రభాత సూర్య :** ప్రజా సమస్యలను తక్షణ పరిష్కరించే విధంగా కృషి చేయడమే లక్ష్యంగా ప్రతి సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 37 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై వేగంగా స్పందించి పోలీసు సేవలు అందజేయాలని అధికారులకు యస్పి సూచించారు. ప్రతి ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని, ప్రజల యొక్క ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక విభాగం పని చేస్తున్నదని, ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# వెల్మకన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విహారయాత్ర



గట్టుపల్ ప్రభాత సూర్య డిసెంబర్ 22గట్టుపల్ మండలం వెల్మకన్నె గ్రామంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్మకన్నె పాఠశాల నుండి విజ్ఞాన విహారయాత్ర: 23/12/2025 నుండి 26/12/2025 వరకు మూడు రోజులపాటు పాఠశాల నుండి విజ్ఞాన.విహారయాత్ర.జరగనుంది. దర్శనీయ.ప్రదేశాలు.బాసర .ధర్మపురి.కుంతల జలపాతం.శ్రీరాంసాగర్ ప్రాజెక్టు.కాళేశ్వరం.ప్రాజెక్ట్.మేడారం. సమ్మక్క.సారక్క. దేవాలయం.ఏటూరి.నాగారం.అడవులు.బొగత జలపాతం. రామప్ప. దేవాలయం. లక్నవరం.వేలాడే.వంతెన.వరంగల్.వేయి.స్తంభాల.గుడి, భద్రకాళి ఆల యం వరంగల్ కోట యాదగిరిగుట్ట.స్వర్ణ.గిరి.దేవాలయం.ఈ విజ్ఞాన విహారయాత్ర కు వెలమకన్నె పూర్వ విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు విద్యార్థులకు అవసరమైన ఖర్చుల నిమిత్తం దాతల రూపంలో కొందరు ఆర్థికంగా మరియు ఆహారం కొరకు బియ్యము కూరగాయల రూపంలో సహాయ.సహకారాలు.అందించినందుకు పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు.దాతలకు.కృతజ్ఞతలు. తెలియజేశారు .దాతల వివరాలు రొయ్య విజయ.నరసింహా.11000.శ్రీరాములు. 5000.రావుల .స్వప్న.రమేష్.బియ్యం.కూరగాయలు మద్ది ప్రవీణ్ రెడ్డి.5000. భీమనపల్లి.పారి జాత2500.చలమల్ల యాదగిరి రెడ్డి 2000 ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు.ఉపాధ్యాయురాలు తదిపర్లు పాల్గొన్నారు

# గ్రూప్ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకం పెంచాలి**

**బిసి సడ్డీ సర్కిల్ లో కోచింగ్ తీసుకొని గ్రూప్ 3,4 లలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను అభినందించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకాన్ని పెంచుతూ కొత్తగా నియమితులైన ఉద్యోగులు జవాబుదారితనంతో పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ప్రభుత్వ బీసీ సడ్డీ సర్కిల్ నందు గ్రూప్ ఉద్యోగాలకు శిక్షణను తీసుకొని పోటీ పరీక్షలలో ప్రతిభ కనబర్చి మెరుగైన ర్యాంకులతో గ్రూప్ 3 గ్రూప్ 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ కు పూలమొక్కలను అందించి మర్యాదపూర్వకంగా కలిసారు. కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియమకం అయిన వారిని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని ఉత్తమంగా పనిచేస్తున్న వారికి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో పనిచేసే శాఖకు జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాల అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని మీపై అధికారులతో కలిసి వృత్తి పట్ల నిజాయితీ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఉత్తమ సేవలతో అందరి అభిమానం పొందుతూ మంచి పేరు తేచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ బీసీ స్టడీ సర్కిల్ లో ఉత్తమైన శిక్షణ తీసుకొని దానికి పట్టుదల జోడించి చదువుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించడం గర్వకారణం అని అన్నారు. ఉద్యోగం సాధించమని ఇక్కడితో ఆపకుండా ఉన్నత స్థానాలకు చేరుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.విజయం కోసం మాత్రమే పని చేస్తే మంచి ఫలితాలు రావాలని మనం చేసే ప్రతి పని అద్భుతంగా చేసినప్పుడు ఆటోమేటిక్ గా విజయవంతం అవుతామని అన్నారు. మనం చేసే ప్రతి పనిలో 100 శాతం మనం దృష్టి పెట్టాలని అన్నారు. మనకు సమాజం నుంచి నేర్చుకున్న పాఠాలు సరి చేసుకుంటూ పని చేస్తే విజయం సాధిస్తామని అన్నారు . ప్రతి ఒక్కరూ ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని దానిని సాధించే దిశగా కృషి చేయడం వలనే మెరుగైన ఫలితాలు సాధిస్తామన్నారు. అనంతరం నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వారిని కలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారిణి జి జ్యోతి బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనగాం గ్రామ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు - అందోజు శంకరాచారి

**నల్గొండ డిసెంబర్ 22 ప్రభాత సూర్య :** జనగాం గ్రామపంచాయతీ సర్పంచ్ ,ఉపసర్పంచ్, వార్డు సభ్యులుగా గెలుపొంది సోమవారం బాధ్యతలు స్వీకరించిన వారందరికీ ఈ సందర్భంగా ఆందోజు శంకరాచారి యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఒక ప్రకటనలో వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గం జనగాం గ్రామాభివృద్ధికి నూతన స్ఫూర్తితో ముందుకు సాగుతూ ప్రజల విశ్వాసాన్ని నెరవేర్చే విధంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన మీరంతా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం నాయకత్వంలో గ్రామం ప్రగతి పథంలో మరిన్ని విజయాలను సాధించాలని కోరారు.



# అక్రమ నిర్మాణాలను వెంటనే చర్యలు చేపట్టాలి: తోట సంతోష్ రెడ్డి....




శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : మియాపూర్ మక్తా మహబూబ్ పేట్ సర్వేనెంబర్ 44 లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, సదరు భవనాలను సీజ్ చేయాలని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి.సంతోష్ రెడ్డి డిమాండ్ చేశారు. సీజ్ చేయబడిన భవనాల వద్ద అధికారులు ఉంచిన బోర్డులను సైతం కొందరు అక్రమార్కులు తొలగించి యథేచ్ఛగా అక్కడ మళ్లీ నిర్మాణాలను చేపడుతున్నారని అన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు కొందరు అలాంటి అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ మామూళ్లు తీసుకుని సదరు భవనాలను చూసీ చూడకుండా వదిలేస్తున్నారని అన్నారు. పేదలు గుడిసెలు నిర్మించుకుంటేతొలగించే అధికారులు బడాబాబుల నిర్మాణాల వైపు ఎందుకు కన్నెత్తి చూడడం లేదని ప్రశ్నించారు. సర్వే నంబర్ 44లో ఉన్నదంతా ప్రభుత్వ భూమి అని, గతంలోనే దీనిపై సంబంధిత అధికారులు స్పష్టత ఇచ్చారని, కానీ ఇప్పుడు ఆ స్థలాలను ఆక్రమించి యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని అన్నారు. 200, 150, 100 గజాల్లో భవనాలను నిర్మిస్తున్నారని, వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, భవనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.



# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి





:జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## ప్రజావాణి కి 17దరఖాస్తులు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 22:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత నిచ్చి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ పద్మజ రాణిలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరిం చారు. జిల్లాలోని నలు మూలల నుండి వచ్చిన ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆర్జీదారుల నుండి వినతులు స్వీకరిస్తూ ,వారితో మాట్లాడి సమస్యలను తెలుసు కున్నారు. సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు పరిశీలించి తక్షణ చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత చొరవ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ సమస్యలపై వచ్చిన వినతులను జాగ్రత్తగా పరిశీలించి, పరిష్కరించ గలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణిలో మొత్తం 17 అర్జీలు రాగా, వాటిని సంబంధిత శాఖలకు తగిన చర్యలకు పంపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈ ఓ జానకి రెడ్డి, పి డి, డి ఆర్ డి ఓ జ్యోతి,ఆర్డీవోలు, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, వ్యవసాయం, విద్య,హౌసింగ్, వైద్య, ఆరోగ్యం, ఇంజనీరింగ్, సంక్షేమ శాఖల జిల్లా అధికా రులు, మున్సిపల్ కమిషనర్లు,తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## రఘునాధపాలేం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గాజుల కృష్ణారావు ప్రమాణ స్వీకారం

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా రఘునాధపాలెం గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇటీవల సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గాజుల కృష్ణారావు సోమవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పంచాయతీ కార్యదర్శి సంక్షేమం లో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ గా ప్రమాణ పత్రంపై సంతకం చేశారు.ఈ పదవి ప్రమాణ స్వీకార మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్ ఏఎంసీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకృష్ణ ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి హాజరై నూతన సర్పంచ్ గాజుల కృష్ణారావు కు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని వారు పేర్కొన్నారు అనంతరం గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ కృష్ణారావు గ్రామ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివాయిగూడెం గ్రామ సర్పంచ్ గా బాణోత్ సునీత నంద్య ప్రమాణ స్వీకారం




**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా రఘునాధపాలేం మండలం శివాయిగూడెం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా విజయం సాదించిన బాణోత్ సునీతనంద్య సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా గ్రామ కార్యదర్శి రోజా సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ప్రమాణ పత్రం పై సంతకం చేశారు ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి



గట్టుప్పల్ ప్రభాత సూర్య డిసెంబర్22:గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామ సర్పంచిగా బాధ్యతలు స్వీకరిస్తున్న రావుల స్వప్న రమేష్. మరియు ఉప సర్పంచ్ గంగనబోయిన మహేష్ కు.శుభాకాంక్షలు తెలుపుతూ.బీఆర్ఎస్. రాష్ట్ర నాయకులు మద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. మన.గ్రామ పంచాయతీ నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభసందర్భంలో, వారికి నా హృదయపూర్వక శు భాకాంక్షలు.తెలియజేస్తున్నాను.సర్పంచ్‌లుగా గెలుపొందిన అభ్యర్థులు చిత్తశు ద్ధితో, అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని.ఆకాంక్షిస్తున్నాను.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వాములై, గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలి. గ్రామ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ధైర్యంగా, నిబద్ధతతో,బాధ్యతా యుతంగా.పనిచేయాలని కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలోరిటైర్డ్ టీచర్ మద్ది రంగారెడ్డి , కాంగ్రెస్ నాయకులు శ్రీ చలమల్ల యాదగిరిరెడ్డి, ఇన్నారెడ్డి మరియు గ్రామ కార్యదర్శి క్రిష్ణ గ్రామ ప్రజలు తదిపర్లు పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ఫుడ్ పాయిజన్ వార్తలు అవాస్తవం

**వదంతులను నమ్మవద్దు .. చీఫ్ వార్డెన్ డాక్టర్ ఎం.గోవర్ధన్**

**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల, వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరిగిందన్న వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదని చీఫ్ వార్డెన్ డాక్టర్ ఎం.గోవర్ధన్ తెలిపారు. శనివారం బి- హాస్టల్లో, హాస్టల్ డే నిర్వహించారని, అందులో కొంతమంది విద్యార్థులు ఆలస్యంగా తినడం వల్ల అజీర్తి అయిందని అన్నారు. వెంటనే వారికి చికిత్స అందించారు. అంతకుమించి ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. విద్యార్థులు అందరూ సురక్షితంగా ఉన్నారని, ప్రసార మాధ్యమాల్లో వచ్చే పుకార్లు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ హాస్టల్ డే లో తనతో పాటు, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందని, తమకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదని అన్నారు. కొంత మంది విద్యార్థులు ఆలస్యంగా తినడం వల్ల మాత్రమే కొంత ఇబ్బంది పడ్డారని, అయితే ఇది ఫుడ్ పాయిజన్ ఏ మాత్రం కాదని ఆయన స్పష్టం చేశారు.

## మండలంలో సర్పంచుల ప్రమాణ స్వీకారం.. బాధ్యతల స్వీకరణ





**వేములపల్లి ప్రభాత సూర్య న్యూస్ డిసెంబర్ 22:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన అభ్యర్థులు సోమవారం పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయా గ్రామ ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచులచే, పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.అనంతరం సర్పంచ్ లకు గ్రామ ప్రత్యేక అధికారులు బాధ్యతలు అప్పగించారు. లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎలికట్టి భరత్ ఉపసర్పంచ్ గంట స్వాతి వార్డు మెంబర్లు బాధ్యతలు స్వీకరించారుప్రమాణ స్వీకారం అనంతరం గ్రామ ప్రత్యేక అధికారులు శాలువాతో సర్పంచ్ తో పాటు పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తామని, గ్రామస్తుల సహకారంతో అన్ని రంగాల్లో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శ్రీనివాస్ రామానుజన్ ఆదర్శంగా తీసుకోవాలి: శాస్త్రవేత్త శ్రావణ్ కుమార్

**చౌటుప్పల్. డిసెంబర్ 22. ప్రభాత సూర్య :** విద్యార్థులు శ్రీనివాస్ రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని శాస్త్రవేత్తలు కావాలని ఆర్ సి ఐ శాస్త్రవేత్త శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ట్రినిటీ హైస్కూల్లో విద్యార్థులకు ఒలంపియాడ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు మండల విద్యాధికారి గురువారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు లచేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు గణితంలో ప్రావీణ్యాన్ని సాధించాలని సూచించారు. ఉపగ్రహాలను పంపాలన్న, చంద్రయానం విజయవంతం కావాలన్నా గణిత ప్రాముఖ్యత చాలా అవసరం ఉందని వారన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు ప్రణాళికతో, లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల చైర్మన్ వెన్ రెడ్డి సంధ్య, ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, విద్యాసంస్థల చైర్మన్ కేవిబీ కృష్ణారావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## డివిజన్ల విభజనలో అవకతవకలు

**హై కోర్టును ఆశ్రయించిన బీజేపీ నాయకులు**



**గండిపేట్, సూర్య ప్రతినిధి:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన డివిజన్ విభజన ప్రక్రియలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని బీజేపీ పార్టీ నాయకులు నారగూడెం మల్లారెడ్డి, పొన్నామోని మల్లేష్ యాదవ్, సొల్కర్ రెడ్డి, విజయ్ కుమార్, దేవర శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, గొరిగే. రాజు, వెంకటేష్. అడ్వకేట్స్ ఆంటోనీ రెడ్డి, అవినీష్ రావులు అన్నారు. సోమవారం ఈ మేరకు వార్డు తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమైన నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. ఈ అంశంపై తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు వివరించారు. ప్రస్తుత డివిజన్ విభజన ప్రజల అభిప్రాయాలు, స్థానిక వాస్తవాలు, భౌగోళిక పరిస్థితులు, జనాభా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోకుండా చేపట్టబడిందని పిటిషన్‌లో వివరించామని, ఈ విభజన వల్ల ప్రజలకు పరిపాలనా ఇబ్బందులు, అభివృద్ధి అసమానతలు, ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యంలో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. సంబంధిత నిబంధనలు, చట్టపరమైన విధానాలను పూర్తిగా పాటించకుండా డివిజన్ విభజన చేపట్టడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నట్లు వివరించారు. ఈ అంశంపై తక్షణమే స్టే విధించాలని, ప్రజల ప్రయోజనాలను కాపాడే విధంగా సరైన మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టును కోరారు. ప్రజల హక్కులు, స్థానిక స్వయంపాలన వ్యవస్థ బలోపేతం కోసం ఈ న్యాయపోరాటం కొనసాగుతుందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు తాము కట్టుబడి ఉన్నామని, పిటిషన్ దాఖలు చేశామన్నారు.

# సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన నామని జగన్నాథం

**గట్టుపల్ ప్రభాత సూర్య డిసెంబర్22:**గట్టుప్పల్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ల చే.గట్టుపల్ గ్రామ ప్రత్యేక అధికారి అయినా మండల తహసీల్దార్ శ్రీ k. రాములు ప్రమాణ.స్వీకారం. చేయించారూ.తదుపరి సర్పంచ్ శ్రీ నామని జగన్నాధం మాట్లాడుతు అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని.తెలివి నారు తదు పరిగ్రామస్తులు.ఎన్నికైన పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. మరియుఈకార్యక్రమంలోనే స్పందన ఫౌండేషన్ తరపున శ్రీ ఇడెం శ్రీనివాస్. గ్రామపంచాయతీకి అంబులెన్స్.ను.బహుకరించడం జరిగింది. ఈ.కార్యక్రమంలో గట్టుపల గ్రామ ప్రత్యేక అధికారి శ్రీ k.రాములు, పంచాయతీ కార్యదర్శి ఎం డి షఫీ, గ్రామస్తులు పాల్గొన్నారు.





# అభివృద్ధే అజెండా శివన్నగూడలో
# కొలువుదీరిన నూతన పాలకవర్గం

మాటలకు పనులు తోడయ్యే పాలన: సర్పంచ్ రాపోలు యాదగిరి నేత స్పష్టం

ప్రతి సమస్యపై స్పందిస్తా: సర్పంచ్ రాపోలు హామీ..

అభివృద్ధికి ఎమ్మెల్యే మద్దతు కీలకం...

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తా: సర్పంచ్ యాదగిరి నేత





మర్రిగూడ, సూర్య ప్రతినిధి : మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామ నూతన పాలకవర్గం అధికారికంగా కొలువుదీరడం ద్వారా గ్రామ పరిపాలనలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్‌గా రాపోలు యాదగిరి నేత ప్రమాణ స్వీకారం చేయగా, ప్రత్యేక అధికారి తహసీల్దార్ శ్రీనివాస్ సర్పంచ్‌తో పాటు గ్రామానికి చెందిన 12 మంది వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం గ్రామంలో రాజకీయ స్థిరత్వంతో కూడిన పాలనకు సంకేతంగా కనిపిస్తోంది. ప్రమాణ స్వీకార అనంతరం సర్పంచ్ రాపోలు యాదగిరి నేత మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి సహాయ సహకారాలతో శివన్నగూడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వెనుకడుగు వేయబోనని, మాటలకు పనులు తోడయ్యేలా పాలన సాగిస్తామని ఆయన తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్య వ్యవస్థ బలోపేతం, త్రాగునీటి సరఫరా, గ్రామ రహదారుల అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, వార్డు సభ్యులు మరియు గ్రామస్తుల భాగస్వామ్యంతో నిర్ణయాలు తీసుకుంటామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతన పాలకవర్గం కొలువుదీరడంతో శివన్నగూడ గ్రామంలో అభివృద్ధిపై ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని తీసుకునే నిర్ణయాలు గ్రామాన్ని స్థిరమైన అభివృద్ధి దిశగా నడిపిస్తాయన్న నమ్మకం గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిట్యాల సబిత యాదిగిరి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోడిగ నరసింహ, 12 వార్డుల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# పారిశ్రామిక ప్రమాధాలపై విజయవంతంగా
# ముగిసిన మాక్ ఎక్సర్ సైజ్






నిశితంగా పర్యవేక్షణ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.

అరబిందో ఫార్మా లిమిటెడ్ యూనిట్ వన్ లోకొనసాగిన మాక్ డ్రిల్.

ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించిన రెస్క్యూ బృందాలు.

అత్యవసర సమయాల్లో అప్రమత్తత ద్వారా నష్టాన్ని నివారించవచ్చు

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 22 :** పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల విషయంలో సన్నద్ధతను తెలుసుకునేందుకు వీలుగా సోమవారం సంగారెడ్డి జిల్లాలో చేపట్టిన మాక్ ఎక్సర్ సైజ్ విజయవంతంగా పూర్తైంది జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్ జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉందన్న విషయాన్ని ప్రయోగాత్మకంగా తెలిసింది. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేలా మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేపట్టిన సహాయక చర్యలు వాస్తవికతను తలపించేలా ఉన్నాయి. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, పారిశ్రామిక ప్రమాదాల సమయాలలో ఏవిధంగా వ్యవహ రించాలన్నది ఆచరణాత్మక రూపంలో చేసిచూపించారు. అంబులెన్స్ లు,అగ్నిమాపక శకటాలు, వైద్య బృందాలు, పోలీస్, రెవిన్యూ, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు చేపట్టిన సహాయక చర్యలు విపత్తుల నిర్వహణపై సన్నద్ధతను చాటిచెబుతూ ప్రజల్లో, పరిశ్రమ కార్మికుల్లో నమ్మకాన్ని పెంపొందింప జేశాయి. ఆయా శాఖల అధికారులతో పాటు ఎస్.డీ ఆర్ ఎఫ్ మాక్ డ్రిల్ విజయవంతానికి దోహదపడ్డారు.పోలీస్, ఫైర్, రెవెన్యూ, , హెల్త్, పరిశ్రమలు తదితర అన్ని శాఖలు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ మాక్ ఎక్సర్ సైజ్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో అప్రమత్తతతో నష్టాన్ని నివారించవచ్చుని అన్నారు. అందరూ సమన్వయంతో పని చేసినప్పుడే నష్టాన్ని నివారించ వచ్చున్నారు. అన్ని శాఖల అధికారులు, కంపెనీ యాజమాన్యం, ఎన్ డీ ఆర్ ఎఫ్, ఉద్యోగుల సమన్వ యంతో మాక్ డ్రిల్ విజయవంతమైం దన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, ఆర్డిఓ రాజేందర్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు, పోలీస్ వైద్య ఆరోగ్య, పరిశ్రమలు రెవిన్యూ శాఖల అధికారులు, అరబిందో కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యానికేతన్ హై స్కూల్లో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం

ముఖ్యఅతిథిగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్



**గండిపేట్ సూర్యా ప్రతినిధి:** జాతీయ గణిత దినోత్సవాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ శ్రీ విద్యానికేతన్ హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎస్.వెంకటేష్ తోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాలలో స్వయంగా విద్యార్థి, విద్యార్థునులు నిర్వహించిన గణిత క్విజ్‌లు, గణిత నమూనాల ప్రదర్శన, సమస్య పరిష్కార కార్యక్రమాలు, సంఖ్యలతో వినోదాత్మక కార్యకలాపాలు విద్యార్థులను రోబో ఆన్సర్ చేసే విధానం పాఠశాలలో అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ గణిత ప్రతిభను ప్రదర్శించగా, ప్రత్యేకంగా తయారు చేసిన గణిత నమూనాలు అందరి ప్రశంసలను పొందాయి. కార్యక్రమంలో మాట్లాడిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాస రామానుజన్ గణిత రంగంలో చేసిన అమూల్యమైన కృషి ప్రపంచానికి ఆదర్శమని తెలిపారు. గణిత శాస్త్రం విద్యార్థుల తార్కిక ఆలోచనా శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు గణిత శాస్త్ర ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, గణితాన్ని భయపడకుండా ఆసక్తితో నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమం చివరలో పాఠశాల యాజమాన్యం బోయ లక్ష్మన్, నాగలక్ష్మి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ఎం.ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శి జి.శ్రవణ్ కుమార్, ట్రెజరర్ ఎస్.ఆర్. రజినీకాంత్, ఏ.యాదగిరి, ఎండీ. వాజిద్, కరుణాకర్, మనోహర్, కిరణ్, మధుసూదన్ రావు, రాజేంద్రప్రసాద్, స్థానిక నాయకులు ఉప్పల్ శ్రీను, సునీల్, బాలరాజ్ యాదవ్, ఉపాధ్యాయులు శ్రీనాథ్, హారిక, సౌజన్యలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో కొలువుదీరిన సర్పంచులు. ఉప సర్పంచులు ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు

నాయకురాలిగా కాదు గ్రామ అభివృద్ధికి సేవకురాలిగా పనిచేస్తా

సర్పంచ్. గునేమోని యాదమ్మ

**పెబ్బేరు. డిసెంబర్ 22 క్రైమ్ మిర్రర్:** పెబ్బేరు మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో మూడు గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మిగతా 17 గ్రామ పంచాయతీలలో ఎన్నికలలో గెలుపొందారు. సోమవారం 20 గ్రామపంచాయతీ సర్పంచులు. ఉప సర్పంచులు. వార్డు సభ్యులు ఆయా ఆయా గ్రామ పంచాయతీల దగ్గర గ్రామపంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు . సుగూరు. సర్పంచ్ గునేమోని యాదమ్మ పరశురాం..ఉప సర్పంచ్ బత్తిని హుస్సేన్ .వార్డు సభ్యుల తో పంచాయతీ కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించారు . ఈ సందర్భంగా సర్పంచ్. గునేమోని యాదమ్మ మాట్లాడుతూ . గ్రామ అభివృద్ధి కోసం సర్పంచుగా నాకు ఈ అవకాశం ఇచ్చిన. సుగూరు గ్రామ ప్రజలకు నాకోసం ఎన్నికలో కష్టపడి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. గ్రామ పెద్దల సహకారంతో పార్టీ నాయకులతో మమేకమై సుగూరు గ్రామ అభివృద్ధికి నేను తోడ్పడుతానని. ఆమె తెలిపారు. గ్రామంలో పరిశుద్యం .మంచినీళ్ల సరఫరా. వీధి దీపాల. సమస్యలు ఉంటే నా దృష్టికి తేవాలి ఆ సమస్యలను. వెంటనే పరిష్కరిస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో. పంచాయతీ కార్యదర్శి. ప్రజా ప్రతినిధులు.గ్రామ పెద్దలు. ప్రజలు బారి ఎత్తున పాల్గొన్నారు



## వందనం గ్రామ సర్పంచ్ ను సన్మానించిన దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాహెబ్

**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికై సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు ఉపసర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులకు శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ అన్వర్ పాషా ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు సంఘ నాయకులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.

## పాలమాకుల నూతన పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, సూర్య ప్రతినిధి:** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మండలం పాల్మాకుల గ్రామంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు. సోమవారం పాలకవర్గం సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ ప్రమాణస్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సచివాలయం వద్ద జరిగిన ఈ వేడుకలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల చేత ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమని, ఎన్నికలు ముగిశాక అందరూ కలిసికట్టుగా గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. పాల్మాకుల గ్రామానికి అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తన పూర్తి సహకారం ఉంటుందని, నిధుల మంజూరులో ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ వార్డుల సభ్యులు, గ్రామ పెద్దలు, భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం అనంతరం ఎమ్మెల్యేను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.